క్లుప్తంగా

ఎమ్మెల్సీని కలిసిన మాల సంఘం సభ్యులు



అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

జగిత్యాలరూరల్: అంతర్గాం ఎస్సీ మాల సంఘం సభ్యులు గురువారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిశారు. ఎస్సీ మాల సంఘ భవనం నిర్మాణం కోసం కొన్ని సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న భూమిలో భవన నిర్మాణం చేపట్టగా.. కొంతమంది కబ్జాదారులు భవన నిర్మాణాన్ని అడ్డుకున్నారని, వారిపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని జీవన్‌రెడ్డికి వివరించారు. వెంటనే జీవన్‌రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

దంతాల రక్షణకు ప్రాధాన్యమివ్వాలి



విద్యార్థిని పరీక్షిస్తున్న వైద్యురాలు సృజన

మల్యాల: దంతాల సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, నోటిని శుభ్రంగా ఉంచుకోవాలని దంత వైద్యురాలు సీహెచ్ సృజన అన్నారు. మ్యాడంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సృజన డెంట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు దంత పరీక్షలు నిర్వహించారు.

కార్యవర్గం ఎన్నిక



రాజేశ్

కోరుట్ల: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పట్టణ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేగొండ రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా కటుకం జగదీశ్వర్, కోశాధికారిగా గండ్ర అన్వేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మల్లాపూర్: రైతు ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా డబ్బా రమేశ్‌రెడ్డిని నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు నల్ల రమేశ్‌రెడ్డి తెలిపారు.
కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా వర్ద సురేశ్(మొగిలిపేట)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీసీ సెల్ మండల కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కొండె రాజం(ఒబులాపూర్), వేములవాడ ఆశాలు(సాతారం), ప్రధాన కార్యదర్శిగా సరికెల మహిపాల్(కుస్తాపూర్), కార్యదర్శిగా అరికెల గంగారెడ్డి(వేంపల్లి), సభ్యులుగా అలిశెట్టి రమేశ్, మీనుగు కొండయ్య, ఏలేటి రమేశ్ ఎన్నికయ్యారు.

బాధ్యతల స్వీకరణ

కథలాపూర్: మండల విద్యాధికారిగా లోకిని శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోను సిబ్బంది శాలువాలతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అర్జున్, మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అంబటి రవి, అనిత, విజయ్, శేఖర్, గణేశ్, హన్మాండ్లు, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో విద్యావ్యవస్థ పటిష్టంగా ఉందని, రెండు మండలాల విద్యాధికారిగా పని చేసిన వాసం భీమయ్య కృషే కారణమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ అన్నారు. గురువారం బీర్‌పూర్ ఎమ్మార్సీ భవనంలో బదిలీపై వెళ్తున్న మండల విద్యాధికారి భీమయ్యను ఘనంగా సన్మానించారు.

పోస్టులు భర్తీ చేయాలని వినతి

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి, మున్సిపల్, పోలీస్ స్టేషన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ ఎండీ షాకీర్ గురువారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతి పత్రం అందజేశారు.

ఖోఖో పోటీల్లో ద్వితీయ బహుమతి

మేడిపల్లి: స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్–17 ఖోఖో పోటీల్లో మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు విద్యార్థులను అభినందించారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి కొనసాగించాలి



కోరుట్లటౌన్: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య తదితరులు



ధర్మపురిలో..



జగిత్యాలరూరల్: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మహిపాల్‌రెడ్డి తదితరులు

కోరుట్లటౌన్: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అన్నారు. గురువారం పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల రజక సంఘం అధ్యక్షుడు నిమ్మల వెంకటనర్సయ్య, కౌన్సిలర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు నివాళి అర్పించారు.

ధర్మపురి: పట్టణంలోని చింతామణి చెరువు కట్ట వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ, దినేశ్ తదితరులున్నారు.

జగిత్యాలరూరల్: ఐలమ్మ పోరాట యోధురాలని జగిత్యాల సింగిల్‌విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి అన్నారు. మోరపల్లి గ్రామంలో ఆమె విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. డాక్టర్ నరేశ్‌రెడ్డి, భూమారెడ్డి, కొత్తకొండ లింగయ్య, గంగన్న, సురేశ్, భూమరాజ్, లింగం పాల్గొన్నారు.

రాయికల్: బీఆర్‌ఎస్ హయాంలో ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించామని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. అల్లీపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. రత్నాకర్‌రావు, స్పందన, మల్లేశ్, చాంద్‌పాషా, గంగారెడ్డి, సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.
రాయికల్ పట్టణంతోపాటు ఇటిక్యాల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సిలర్ శ్రీధర్‌రెడ్డి, రాజు, భూమయ్య, గంగాధర్, శ్రీను, రమేశ్, గంగాధర్, రాజం, శ్రీను పాల్గొన్నారు.

మల్యాల: ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి యువత కొనసాగించాలని రజక సంఘం మండల అధ్యక్షుడు పోచంపల్లి రాయమల్లు అన్నారు. స్థానిక రజక సంఘం నాయకులు మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. శ్రీకాంత్, కనగర్తి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్, అర్పపల్లి గ్రామాల్లో ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం పూలమాలలేసి నివాళి అర్పించింది.

మల్లాపూర్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీడీవో జగదీశ్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: వెంకట్రావుపేట, భీమారం, కొండపూర్, పోరుమల్ల, కమ్మరిపేట గ్రామాల్లో నిర్వహించారు. చెక్కపల్లి రఘు, కడతల వెంకటేశ్, అంగడి ఆనంద్, ఎర్రాల రాజేశ్, నాగెల్లి మహేశ్ పాల్గొన్నారు.

పెగడపల్లి: అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించి నివాళి అర్పించారు. మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు ఐలమ్మ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, డీటీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండల కేంద్రం, బొమ్మెన, సిరికొండ గ్రామాల్లో నిర్వహించారు. బొమ్మెన గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రజక సంఘం మండలాధ్యక్షుడు చిలుముల మహేశ్, రాజేందర్, ప్రసాద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మల్యాల: మానాల గ్రామానికి వెళ్లేందుకు ఎస్సారెస్పీ కాలువపై ఉన్న వంతెన వద్ద భారీ గుంతలు పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు దెబ్బతినడంతోపాటు వంతెనపై ఇసుక పేరుకుపోవడంతో వాహనదారులు రాత్రి తిప్పలు పడుతున్నారు. అధికారులు స్పందించి వంతెనపై ఇసుక తొలగించడంతోపాటు గుంతలు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వేణుగోపాల్, మానాల పంచాయతీ కార్యదర్శి, ఫోన్ నంబర్: 9441865305

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 9440061630, 9705346643

అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించాలి

బుగ్గారం: విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుగ్గారం జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం జగిత్యాల రూరల్, అర్బన్, బుగ్గారం మండలాల పాఠశాలల జీవశాస్త్రం ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష లక్ష్యంగా విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపర్చడానికి ప్రతీ ఒక్కరు సమర్థవంతంగా పని చేయాలని అన్నారు. జిల్లా అబ్జర్వర్ పెద్దిరాజు, సబ్జెక్టు రిసోర్సుపర్సన్లు తిరుపతి, నర్సయ్య, క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్: విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్ అన్నారు. గురువారం వెల్గటూర్ జెడ్పీ హైస్కూల్‌లో వెల్గటూర్, ఎండపల్లి, గొల్లపల్లి మండలాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని గణితం స్కూల్ అసిస్టెంట్ల సమావేశానికి హాజరయ్యారు. హెచ్‌ఎం నందయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసామగ్రి పంపిణీ



ధర్మపురిలోని అంగన్‌వాడీ కేంద్రంలో క్రీడాసామగ్రి

ధర్మపురి: ధర్మపురిలోని న్యూహరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రానికి క్రీడాసామగ్రిని పంపిణీ చేశారు. ధర్మపురికి చెందిన చాడ బుచ్చన్న–పద్మ దంపతులు గురువారం తన మనుమడు రాహుల్ పుట్టిన రోజు సందర్భంగా చిన్నారులు ఆడుకోవడానికి ఉపయోగపడే జారుడు బల్ల, ఆట వస్తువులను బహూకరించారు.

అంగన్వాడీ కేంద్రంలో ఆహార ప్రదర్శన

మెట్‌పల్లిరూరల్: ఆత్మనగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో ఆహార ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా గురువారం పలు రకాల ఆహారాన్ని తయారు చేసి ప్రదర్శించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీం సుల్తానా, ఏఎన్‌ఎం వసంత, అంగన్వాడీ టీచర్లు సుజాత, నాగమణి, ఎస్‌హెచ్‌జీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: తక్కళ్లపెల్లి, దుంపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు రజిత, సునీత, గోదావరి, మహిళలు పాల్గొన్నారు.



ఆత్మనగర్‌లో ఆహార ప్రదర్శన కార్యక్రమం

రాయికల్: పోషకాహారంతోనే పిల్లల ఎదుగుదల సాధ్యమని సీడీపీవో మమత అన్నారు. ఇటిక్యాల గ్రామంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో చిరంజీవి, సూపర్‌వైజర్ పద్మావతి, ఏపీఎం చక్రవర్తి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన



చీడపీడలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

ధర్మపురి: ధర్మపురితోపాటు మండలంలోని బోదర నక్కల చెరువు గూడెం, దుబ్బలగూడెం, జైనా, బూరుగుపల్లె గ్రామాల్లో గురువారం వ్యవసాయ విస్తరణాధికారులు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల పత్తి పంటకు సోకుతున్న చీడపీడల నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి అయ్యోరి అజయ్‌కుమార్ తెలిపారు. వరిలో బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు సోకే ప్రమాదముందన్నారు. ఏఈవోలు నవ్య, సమత, ధరణి, రైతులు తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తా

ఇబ్రహీంపట్నం: అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం వేములకుర్తి గ్రామంలో జంబి కొట్టె స్థలం వద్ద రోడ్డుపై నీళ్లు ప్రవహిస్తుండటంతో స్థలాన్ని పరిశీలించి మురుగు కాలువ నిర్మాణానికి రూ.2లక్షలు మంజురు చేస్తానని హామీ ఇచ్చారు. బలమ్మ రేవుకు వెళ్లే దారిలో రోడ్డు అధ్వానంగా ఉండి రోడ్డుపై నుంచి నీళ్లు ప్రవహిస్తుండటంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను హైలెవల్ వంతెన నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని పంచాయతీరాజ్ డీఈ రమణారెడ్డిని ఆదేశించారు. ఈ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ గంగారెడ్డి, నాయకుడు పెంట లింబాద్రి, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వేములకుర్తిలో మురుగు కాలువ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న జువ్వాడి నర్సింగరావు

బీఆర్‌ఎస్ నిధులతో శంకుస్థాపనలా..

రాయికల్: బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు రూ.25లక్షల నిధులు మంజూరు చేస్తే.. మైతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని రాయికల్ బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. తామే మంజూరు చేయించామంటూ శంకుస్థాపనలో పాల్గొనడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. స్పందన, ఉదయశ్రీ, కొల్లూరి వేణు, గంగారెడ్డి, సాగర్‌రావు పాల్గొన్నారు.


ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయండి

జగిత్యాలటౌన్: రాయికల్ మండలం మంగ్యానాయక్‌తండాలోని సర్వే నంబర్ 58లోని పదెకరాల ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని గ్రామస్తులు గురువారం కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మాలవత్ తిరుపతి, మాలోత్ నరేందర్, పాల్యం ప్రభాకర్, జగన్, హరిదాస్, మోహన్, రవీందర్, భాస్కర్, తిరుపతి, రమణ, గంగాధర్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో మంగ్యానాయక్‌తండా వాసులు

కృష్ణవేణిలో స్వచ్ఛభారత్



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

రాయికల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో స్వచ్ఛభారత్‌లో భాగంగా గురువారం పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డుకిరువైపులున్న మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. కరస్పాండెంట్ జూపల్లి తిరుపతిరావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మేడిపల్లి: పోరుమల్ల, వెంకట్రావుపేట గ్రామాల్లో సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి నిరుపేదలైన ఆకుల ప్రభాకర్, పల్లి సతీశ్ కుటుంబాలకు రూ.5వేల చొప్పున, గ్రామంలో చందాల రూపంలో సేకరించిన రూ.30వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు.

మల్లాపూర్: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన మిత్రుడు మాట్ల అజయ్ కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. మండల కేంద్రానికి చెందిన అజయ్ కుటుంబానికి 2009–10 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.22వేల ఆర్థిక సాయం, 50కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

కథలాపూర్: పోసానిపేట గ్రామానికి చెందిన మారెల్లి లక్ష్మి అనే నిరుపేద మహిళకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, రూ.1,000 నగదు అందించారు. తీగల మధురెడ్డి, నరేశ్, గాంధారి నాగరాజు, గంగారెడ్డి, రమేశ్, అశోక్, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

కోరుట్ల: సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో సీపీఎం నాయకుడు సీతారాం ఏచూరికి గురువారం నివాళి అర్పించారు. కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, నాయకులు కొంతం రాజం, సుతారి రాములు, భూమయ్య, విశ్వనాథం పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడికి పరామర్శ

మల్లాపూర్: సాతారం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఉడుగుల గంగాధర్ తండ్రి రాజం ఈనెల 14న అనారోగ్యంతో మృతిచెందగా.. బాధిత కుటుంబ సభ్యులను గురువారం పీసీసీ నాయకుడు, ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు.

స్థలం చూపిస్తే షెడ్డు నిర్మిస్తాం

కొండగట్టు(చొప్పదండి): కొండగట్టు అంజన్న ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కరీంనగర్‌కు చెందిన ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేకుల షెడ్డు నిర్మిస్తామని చైర్మన్ శ్రీనివాస్ సూపరింటెండెంట్ సునీల్‌కు వినతిపత్రం అందించారు. షెడ్డు నిర్మాణానికి అవసరమయ్యే స్థలం చూపించి అనుమతిస్తే పనులు మొదలుపెడతామన్నారు.

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

జగిత్యాల: పోటీ ప్రపంచంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలని రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ అన్నారు. ప్రముఖ నైపుణ్య శిక్షణ సంస్థ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించారు. నరేశ్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

వెల్గటూర్: గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, గురుకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 28న హైదరాబాద్‌లో తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రిన్సిపాల్ హరిత, ఉపాధ్యాయులు రహీం, చంద్రమౌళి, రవీందర్, లక్ష్మి, రఘుపతి, రమ్య, దివ్య, నర్సింహారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని..

మెట్‌పల్లిరూరల్: అక్టోబర్ 4న జిల్లా కేంద్రంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని రైతు ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. వేంపేటలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. పన్నాల తిరుపతిరెడ్డి, రమేశ్, నరసింహ, నారాయణరెడ్డి, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

కొండగట్టు(చొప్పదండి): చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్‌లో 45 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. తిర్మలాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగరావు, పిడుగు ప్రభాకర్‌రెడ్డి, చిలువేరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్‌పల్లిని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి

సారంగాపూర్: గణేశ్‌పల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన ఈఈ

జగిత్యాలరూరల్: జగిత్యాల ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రమేశ్ గురువారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని గురువారం భక్తులు అంతంత మాత్రంగానే దర్శించుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	03	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	19	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	04	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	02	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	06	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	15	560
నందీశ్వర సూట్స్	05	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	21	448
పార్వతీపురం స్పెషల్	19	672
పార్వతీపురం సాధారణ	19	336

– వేములవాడ

వీఆర్‌ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇప్పించాలి

రాయికల్: 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏ వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని కోరుతూ గురువారం 61 ఏళ్లు పైబడిన వీఆర్‌ఏలు, వారి వారసులు తహసీల్దార్ ఖయ్యూంకు వినతిపత్రం సమర్పించారు. విద్యార్హతలు కలిగి ఉన్నవారికి ఉద్యోగం ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం స్పందించి నియామక పత్రం అందించి ఆదుకోవాలని కోరారు. తిరుపతి, నరేశ్, నజీర్, లక్ష్మీనర్సయ్య, పోచయ్య, ఇమ్రాన్, మమత పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వీఆర్‌ఏల వారసులు

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మెట్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి అన్నారు. పట్టణంలోని 14వ వార్డు 220 బూత్‌లో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. చిట్నేని రఘు, చెట్లపల్లి సుఖేందర్, బొడ్ల రమేశ్, దొనికెల నవీన్ తదితరులున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సారంగాపూర్: సారంగాపూర్, రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ హరీశ్, ఏఈ సతీశ్ తెలిపారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

మల్యాల: మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ మునీందర్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 75 మందికి రూ.75,08,700 చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యారంగ సమస్యలపై పోరాటం

ధర్మపురి: విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ నిరంతరం పోరాడుతుందని విభాగ్ సంఘటన మంత్రి రామకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ అన్నారు. పట్టణంలో గురువారం ఏబీవీపీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కన్వీనర్ సునీల్‌కుమార్, నగర కార్యదర్శి నరెడ్ల విఘ్నేశ్, ఉపాధ్యక్షుడు గణేశ్, అఖిలేశ్ తదితరులున్నారు.

మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి

సారంగాపూర్: మున్నూరు కాపుల సంక్షేమానికి, అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్ అన్నారు. గురువారం బీర్‌పూర్ మండల కేంద్రంలో బీర్‌పూర్ మండల మున్నూరు యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించే స్వాగత తోరణానికి ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.